ప్రెస్ రిలీజ్ తేది.14-10-2020

వర్షాలు, వరదల కారణంగా ఎలాంటి నష్టం జరుగకుండా అధికారులు క్షేత్రస్థాయిలో అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు డాక్టర్ ఎ.శరత్ అధికారులను ఆదేశించారు.

బుధవారం ఉదయం జిల్లా కలెక్టరు సెల్ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఎన్.శ్వేత, జిల్లా అదనపు కలెక్టరు పి.యాదిరెడ్డి, డిఎస్‌పిలు, ఆర్‌డిఓలు, తహాశీలుదార్లు, నీటిపారుదల శాఖ, పంచాయితీరాజ్ శాఖ, రోడ్లు భవనాల శాఖ ఇఇ, డిఇ, ఎఇ, విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్లతో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు, బ్రిడ్జిలు, కల్వర్టులు, లోతట్టు ప్రాంతాలు, ముంపుకు గురయ్యే ప్రాంతాలను, తీసుకోవాల్సిన చర్యలను సమీక్షించించారు.

ఈ సందర్భంగా ఆయన గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా రెవిన్యూ, పోలీసు, నీటిపారుదల, రోడ్లు భవనాల శాఖ అధికారులు పూర్తి సమన్వయంతో అప్రమత్తంగా వుండి క్షేత్రస్థాయిలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. చెరువులు, కాలువలకు సంబంధించి స్లూయన్‌లు, కట్టలు, అలుగు ప్రదేశాలను, చెరువులు నిండి ఓవర్‌ఫ్లో అయ్యే చోట, బ్రిడ్జి, కల్వర్టులను వంద శాతం పరిశీలిస్తుండాలని తెలిపారు. సింగూర్ ప్రాజెక్టు నుండి నిజాంసాగర్ ప్రాజెక్టుకు వచ్చే మంజీరా నది పరివాహక 11 గ్రామాలలో టామ్‌టామ్ ద్వారా ప్రజలను అప్రమత్తం చేయాలని, ఎలాంటి నష్టం జరుగకుండా చూడాలని, రాత్రివేళలో ఎవరూ బయటకు రాకుండా చూడాలని, అవసరమైన చోట్లలో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ముంపుకు గురి అయ్యే ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాలలో అవసరమైన చోట ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాలలో రిలీఫ్ క్యాంప్‌లు ఏర్పాటు చేసి భోజన వసతి కల్పించాలని తెలిపారు. కూలిపోయే పరిస్థితిలో వున్న ఇండ్లను గుర్తించి వారిని అప్రమత్తం చేయాలని, రిలీఫ్ క్యాంప్‌లో వసతి కల్పించాలని తెలిపారు. విద్యుత్ స్థంభాలు, లైన్లను నిరంతరం పర్యవేక్షించాలని, విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కలుగకుండా క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా వుండాలని విద్యుత్‌శాఖ సూపరింటెండెంట్ ఇంజనీరును ఆదేశించారు. వర్షాలు వరదల కారణంగా జిల్లాలో ఎలాంటి నష్టం జరుగకుండా మండల, గ్రామ స్థాయిలో అన్ని శాఖల సిబ్బంది అప్రమతంగా వుండాలని, విధుల పట్ల ఎలాంటి నిర్లక్ష్యం వహించినా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

---

జిల్లా పౌర సంబంధాల అధికారి, కామారెడ్డి గారిచే జారీ చేయనైనది.